లక్ష్మణ్‌బాపూజీ ఆశయసాధనకు పాటుపడాలి

- నారాయణపేట కలెక్టర్ సిక్తాపట్నాయక్

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 27 : కొండాలక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు పాటుపడాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. శుక్రవారం వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బాపూజీ జయంతి కార్య క్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై లక్ష్మణ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఖలీల్, ఏవో జయసుధ, డీపీఆర్‌వో రషీద్, వార్డెన్‌లు మసూద్, రేణుక, మంజుల తదితరులు పాల్గొన్నారు.

బలహీన వర్గాల ఆశాజ్యోతి : ఎస్పీ

అన్నివర్గాల సంక్షేమం కోసం పోరాడిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కొండాలక్ష్మణ్ బాపూజీ అని ఎస్పీ యోగేష్‌గౌతమ్ అన్నారు. శుక్రవారం బాపూజీ జయంతి సందర్భంగా పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ నరసింహ, డీపీవో సూపరింటెండెంట్ శంకర్‌లాల్, ఆర్‌ఎస్సైలు శివశంకర్, రాములు తదితరులు పాల్గొన్నారు. మార్కండేయస్వామి ఆలయంలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో బాపూజీ జయంతి నిర్వహించారు.

పోరాట యోధుడు లక్ష్మణ్ బాపూజీ

మహబూబ్‌నగర్ అర్బన్, సెప్టెంబర్ 27 : అలుపెరగని పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పద్మావతికాలనీ గ్రీన్‌బెల్ట్‌లో కొండా లక్ష్మణ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ అధికారి ఇందిర, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, విజయ్‌కుమార్, షబ్బీర్, బెనహర్ పద్మశాలి సంఘంఅధ్యక్షుడు అనంతరాములు, శశాంక్, ప్రతాప్, బాలరాజు, రాజశేఖర్ పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని పద్మావతికాలనీ గ్రీన్‌బెల్ట్‌లో మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు ఆధ్వర్యంలో బాపూజీ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో ముడామాజీ చైర్మన్ వెంకన్న, శివరాజ్, కౌన్సిలర్ రవికిషన్‌రెడ్డి, రమేశ్‌నాయక్, సతీశ్ పాల్గొన్నారు.

బాపూజీకి ఘన నివాళి..

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, సెప్టెంబర్ 27 : నిజమైన త్యాగానికి కొండా లక్ష్మణ్ బాపూజీ నిలువెత్తు నిదర్శనమని వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం పాలమూరు యూనివర్సిటీ, మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, విద్యుత్ భవనతో పాటు విద్యాలయాలు, పాఠశాలల్లో కొండాలక్ష్మణ్ బాపూజీ జయంతి నిర్వహించారు. పీయూ ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు మాట్లాడారు. ఎస్పీ ఆఫీస్ ఆవరణలోని జోగుళాంబ జోన్-7 కార్యాలయంలో చిత్రపటానికి డీఐజీఎల్ఎస్‌చౌహాన్, ఎస్పీ జానకి, పోలీసు అధికారులు పూలమాల వేసి నివాళులర్పించారు.

జోగుళాంబ జోన్-7 కార్యాలయంలో బాపూజీచి త్రపటంవద్ద నివాళులర్పిస్తున్న డీఐజీ, ఎస్పీ, తదితరులు

పేటలో నివాళులర్పిస్తున్నకలె క్టర్ సిక్తాపట్నాయక్

ధన్వాడలో..

ధన్వాడ, సెప్టెంబర్ 27 : శుక్రవారం భక్తమార్కెండ యస్వామి ఆలయంలో బాపూజీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బాలరాజు, బాలయ్య, నాగార్జున, శివాజీ, వెంకట్‌రాములు, సురేందర్, శ్రీనివాసులు, నర్సిములు, భాస్కర్, నరేందర్ పాల్గొన్నారు.

హన్వాడలో..

హన్వాడ, సెప్టెంబర్ 27 : లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా శుక్రవారం మండలంలోని బుద్దారం, తాసీల్దార్ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో తాసీల్దార్ కిష్టానాయక్, ఎంపీడీవో యాశోదరమ్మ, మాజీ సర్పంచ్ చెన్నయ్య, రవికుమార్ పాల్గొన్నారు.

భూత్పూర్‌లో..

భూత్పూర్, సెప్టెంబర్ 27 : మండలంలో లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఎంపీడీవో, పీహెచ్‌సీలో, మున్సిపల్ కార్యాలయాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

దేవరకద్రలో..

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), సెప్టెంబర్ 27 : కౌకుంట్ల, చిన్నచింతకుంట మండలాల్లో బాపూజీ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

జడ్చర్లలో..

జడ్చర్ల, సెప్టెంబర్ 27 : జడ్చర్లలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్ ఆవరణలో లక్ష్మణ్ బాపూజీ జయంతిని నిర్వహించారు. బీసీ జాగృతిసేన ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నిరంజన్, నర్సింహులు, విజయకుమార్ ఉన్నారు.

బాలానగర్‌లో..

బాలానగర్/రాజాపూర్, సెప్టెంబరు 27 : కొండాలక్ష్మణ్‌బాపూజీ జయంతిని శుక్రవారం బాలానగర్, రాజాపూర్ మండలాల్లో నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవోలు విజయకుమారి, మచ్చేందర్, ఎంఈవోలు శంకర్, సుధాకర్, అధికారులు శ్రీనివాసరావు, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళి

మక్తల్, సెప్టెంబర్ 27 : కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం మక్తల్ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి మున్సిపల్ సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సత్యనారాయణ, మున్సిపల్ మేనేజర్ ఖాదర్‌ఖాన్, ఏఈ సురేశ్ పాల్గొన్నారు.

పేట ఎస్పీ కార్యాలయంలో..

పాలమూరు యూనివర్సిటీలో..

పీయూలో సీనియర్ అధ్యాపకుడుభూ మయ్యను సన్మానిస్తున్న ఇన్‌చార్జిరి జిస్ట్రార్

మక్తల్‌లో మున్సిపల్ కార్యాలయంలో..



ధన్వాడలో మార్కెండయ స్వామి ఆలయంలో..



జడ్చర్ల మున్సిపల్ కార్యాలయంలో..

లక్ష్యం మేరకు ధాన్యం సేకరించాలి

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 27 : వానాకాలం 2024కు గాను నిర్ధేశించిన లక్ష్యం మేరకు కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో వరి కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించి మాట్లాడారు. జిల్లా వరి సాగు అంచనా, దిగుబడి, కేంద్రాల ఏర్పాటు ప్రతిపాదనలపై అడిగి తెలుసుకున్నారు. సన్నరకం వరికి ప్రభుత్వం అదనంగా రూ.500 బోనస్ పెంచిందని, దీంతో కొనుగోళ్లు పెరిగే అవకాశం ఉంటుందన్నారు. అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ మాట్లాడుతూ ఈ సీజన్‌లో 3.52లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా ఉండవచ్చని, అక్టోబర్ మొదటి వారంలోనే కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుందని, మొత్తం 100 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరా లశాఖ అధికారి సుదర్శన్, సివిల్‌సప్లై మేనేజర్ దేవదాసు, ఆర్డీవో మేఘాగాంధీ, డీఎంవో బాలమణి, అడిషనల్ డీఆర్డీవో అంజయ్యతది తరులుపాల్గొన్నారు.

వయోవృద్ధులపై ప్రత్యేకశ్రద్ధ చూపాలి

వయోవృద్ధులపై ప్రత్యేకశ్రద్ధ చూపాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ సూచించారు. అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మహిళా శిశు దివ్యాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులచే సత్యనారాయణ చౌరస్తా నుంచి వీరసావర్కర్ చౌరస్తా వరకు నిర్వహించిన వాక్‌తాన్ ర్యాలీ ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి జయ పాల్గొన్నారు.

పర్యాటకపరంగా అభివృద్ధి చెందాలి

జిల్లా పర్యాటక పరంగా అభివృద్ధి చెందాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యువటూరిజం క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి రషీద్, కళాశాల ప్రిన్సిపాల్ మెర్సివసంత, క్లబ్ కోఆర్డినేటర్లు షఫీక్‌అహ్మద్, అధ్యాపకులు రంగారెడ్డి, నారాయణగౌడ్, నిర్మల, సంగీత తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నివాళులర్పిస్తున్న మాజీఎమ్మెల్యే చిట్టెం

మక్తల్, సెప్టెంబర్ 27 : మండలంలోని సంగంబండకు చెందిన వడ్లమల్లేశ్ అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మా జీఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి శుక్రవారం సంతాపం తెలిపారు. అలాగే సత్యారెడ్డి, సుధాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, చంద్రశేఖర్ పాటు తదితరులు ఉన్నారు

ముందలితండాలో విద్యుత్ పునరుద్ధరణ

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 27 : మహమ్మదాబాద్ ముందలితండాలో మూడు రోజులుగా విద్యుత్ లేకపోవడంతో 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో ఈ నెల 26న 'కరెంటు కోసం గిరిజనుల ధర్నా' అనే శీర్షికన ప్రచురించిన కథనానికి విద్యుత్‌శాఖ అధికారులు స్పందించారు. తండా ప్రజల సౌకర్యార్థం 25కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయించినట్లు ట్రాన్స్‌కో ఎస్ఈ పీవీ రమేశ్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు.

కుంటనుప రిశీలించినఆ ర్డీవో

దేవరకద్ర, సెప్టెంబర్ 27 : మండల కేంద్రంలోని మల్లెపాపయ్య కుంటను ఆర్డీవో నవీన్ శుక్రవారం పరిశీలించారు. మండలంలోని మల్లెలమెపాప కుంటను ఆయకట్టు రైతులు కొంతమంది కుంటను కాపాడాలని ఫిర్యాదు చేయడంతో ఆర్డీవో శుక్రవారం కుంట దగ్గరకు వెళ్లి ఆయకట్టు విస్తీర్ణంఎంత ఉందో చూసి హద్దులు నిర్ణయించాలని అధికారులను అడిగి తెలుసుకున్నారు.

బహిరంగ ప్రకటన

This is inform to All public that my client Smt. Suma Patil W/o Siddiramappa, R/o Alampally Village lost her Original Regd. Sale Deed Doc.No. 401/2021, date 28-06-2021 near Krishna Xerox Centre on 18-09-2024, that said sale deed is for the lands Sy.No. 304/A2, Sy.No.305/A, Sy.No. 307/A of Alampally Village, Krishna Mandal, Narayanpet Dist., she made Police complaint through Mee Seva No. 15202309241245541500. Police Krishna searched for the same but invain and Issued missing certificate on 27-09-2024. Hence if any person found the same, please inform me and hand it over to me.

LAKSHMIKANTHA RAO
Advocate
1-4-143, Newtown, Mahabubnagar
Cell:9963496602

విద్యార్థి ఉద్యమంలో పీడీఎస్‌యూది ఘనమైన చరిత్ర

నారాయణపేట, సెప్టెంబర్ 27 : విప్లవ విద్యార్థి ఉద్యమంలో పీడీఎస్‌యూకు ఘనమైన చరిత్ర ఉందని పీడీఎస్‌యూ ఉమ్మడి మహబూబ్‌నగర్ మాజీ జిల్లా అధ్యక్షుడు కాళేశ్వర్, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి రా ము తెలిపారు. పీడీఎస్‌యూ ఏర్పడి 50 ఏండ్లు పూర్తయిన సందర్భంగా పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాయికుమార్ అధ్యక్షతన స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ సంఘం ఏర్పడినప్పటి నుంచి నేటీవరకు విద్యారంగ సమస్యలపై అనేక పోరాటాలు చేశామన్నారు. అంతకుముందు సిటిజన్ క్లబ్ నుంచి ఎస్ఆర్ గార్డెన్ వరకు విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్, జిల్లాసహాయ కార్యదర్శి గౌస్, కోశాధికారి వెంకటేశ్, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు మారుతి, విద్యార్థులు పాల్గొన్నారు. ర్యాలీలో పాల్గొన్న పీడీఎస్‌యూ నాయకులు, విద్యార్థులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు C. Naresh S/o Dastaiah, age 24 years, Occ: Business, R/o H.No.3-7, Gundmal Village, Kosgi Mandal, Narayanpet Dist. **Applicant / Borrower,** Hemalatha D/o Lakshmappa W/o Dastaiah, age 48 years, Occ: Business, R/o H.No.3-7/1, Gundmal Village Kosgi Mandal, Narayanpet Dist., **Co-Borrowers / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వృవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential open plot bearing No.49, admeasuring 133.33 Sq. yrds out of Sy.No. 293/^B/^D^E^H, 293^B/^D^F, 293/^B/^D^E^G, 293/^E situated at Tadparthy shivar Boothpur Mandal, Mahabubnagar Dist., which is bounded as under: **East:** Plot No.48, **West:** 25" Road, **North:** Plot No.48, **South:** Plot No.50.

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Siraj Ahmed S/o Chand Pasha, age 36 years, Occ: Business, R/o H.No.1-6-64/18/1, Ashok nagar, Narayanpet Dist. **Applicant / Borrower,** Mukthar Ahmed S/o Chand Pasha, age 45 years,Occ: business, R/o H.No.1-6-64/18/1, Ashok nagar, Narayanpet Dist. **Co-Borrowers / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వృవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential Open Plot bearing No.3 & 4, constructed in residential plots admeasuring 111.11 sq.Yrds., out of Sy.No.468/P situated at Pallabuzuru Village, Narayanpet Dist., which is bounded as under: **East:** Plot No.5, **West:** Plot No.2, **North:** Plot No.2, **South:** Narayanpet to Hyderabad 100" Road.

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HOUSE FOR SALE

★కల్వకుర్తిలో 150 గజాల ఇండిపెండెంట్ హౌస్ అమ్మకానికి సిద్ధంగా ఉన్నది. 40 అడుగుల రోడ్ మరియు 700 మీటర్ల నుండి MBNR X రోడ్. రేటు: 50 లక్షలు. సెల్ నెం.: 9010333505.
NT-335168

KIDNY STONES

★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580
NT- 332617

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

BUSINESS OFFER

★పెట్టుబడి పెట్టండి.. ప్రతిరోజూ సాయంత్రం లాభాలు పొందండి... వ్యాపారం చేయాలనుకునే వారికి అవకాశం. ఆఫీస్: ఎల్.బి.నగర్, హైదరాబాద్. 8897651635.
NT-338767

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

స్టాఫ్ నర్స్ సస్పెన్షన్

మాగనూరు, సెప్టెంబర్ 27 : ప్రభుత్వ దవాఖానలో మెరుగైన వైద్యం అందిస్తున్నామని ఓ వైపు ప్రభుత్వం చెబుతున్నా ఆచరణలో మాత్రం వైద్యులు, సిబ్బంది లేక రోగులు ప్రైవేట్ దవాఖానలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొన్నది. మాగనూరులోని ప్రభుత్వ దవాఖానలో గురువారం వైద్య సిబ్బంది లేకపోవడంతో రోగులు చేసేది లేక వెనుదిరిగి వెళ్లాల్సి వచ్చింది. ఈ కథనం 'నమస్తే తెలంగాణ దినపత్రిక'లో గురువారం ప్రచురితం కావడంతో డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి స్పందించి స్టాఫ్‌నర్స్ తులసిని సస్పెన్షన్ చేసినట్లు తెలిపారు. అలాగే మహేంద్రమ్మ అనే స్టాఫ్‌ను నియమించినట్లు డాక్టర్ వినోద్ గౌడ్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నలుగురికి తీవ్రగాయాలు

మిడ్జిల్, సెప్టెంబర్ 27 : రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొనడంతో ఒకరు మృతిచెందగా, నలుగురు గాయపడిన ఘటన మండలంలో చోటుచేసుకున్నది. ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు కథనం ప్రకారం.. కొత్తపల్లికి చెందిన ఆనందు తన బామ్మర్దితో కలిసి మిడ్జిల్ వైపు వెళ్తుండగా. జడ్చర్ల వైపు వెళ్తున్న శ్రీనీవాసులు కొత్తపల్లి గ్రామ సమీపంలో బైక్‌లు ఢీకొని శ్రీనివాసులు అక్కడికక్కడే మృతిచెందాడు. గాయపడిన వారికి చికిత్స కోసం దవాఖానకు తరలించారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

కృష్ణ, సెప్టెంబర్ 27 : పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన ఘటన శుక్రవారం మండలంలోని కాన్‌దొడ్డిలో చోటుచేసుకున్నది. గ్రామానికి చెందిన తారేశ్ కుటుంబ కలహాలతో పొలం వద్దకు వెళ్లి శుక్రవారం పరుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు వెంటనే ప్రభుత్వ దవాఖానకు తరలించగా, చికిత్స చేశారు.

ఇద్దరు ఆత్మహత్య

హన్వాడ, సెప్టెంబర్ 27 : మండలంలోని వేపూర్‌కు చెందిన శివకుమార్ కిడ్నీలో రాళ్లతో బాధపడుతూ ఈనెల 22న పొలం వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన గ్రామస్తులు చికిత్స కోసం హైదరాబాద్‌ఖ తరలించగా, చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. అలాగే మాదారం గ్రామానికి చెందిన నవనీత(27) కడుపునొప్పితో బాధపడుతూ మనస్థాపం చెంది 26న ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ తెలిపారు.

చిరుతదాడిలో కోడే మృతి

ధన్వాడ, సెప్టెంబర్ 27 : మండలంలోని ఈర్లగుట్ట శివారులో మందిపల్లి గ్రామానికి చెందిన రైతు కోటకొండ రాములుకు చెందిన కోడే శుక్రవారం ఉదయం చిరుతదాడిలో మృతిచెందింది. ఉదయం పశువులపై చిరుతదాడి చేయగా రూ.70వేల విలువగల కోడే మృతి చెందినట్లు రైతు తెలిపారు. చిరుతదాడి విషయమై ఆటవీశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు రైతు తెలిపారు.

కార్మికులకు వైద్య శిబిరం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 27 : మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలోని పారిశుధ్య కార్మికులకు శుక్రవారం ఆరోగ్యశిబిరం నిర్వహించారు. కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణకు పాటుపడే కార్మికులు ఆరోగ్యంపై ప్రత్యేకశ్రద్ధ చూపాలని సూచించారు. కార్యక్రమంలో ఎల్‌డీఎం కల్పభాస్కర్, పాల్గొన్నారు.

ట్యాంకుల పరిశుభ్రతపై శిక్షణ

భూత్పూర్, సెప్టెంబర్ 27 : ఎంపీడీవో కార్యాలయంలో తాగునీటి సహాయకులకు మిషన్ భగీరథ పథకం ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం పైపులైన్లు, ట్యాంక్‌ల పరిశుభ్రతపై నార్యానాయక్ వివరించారు.

పర్యాటక ప్రదేశాలకు పూర్వవైభవం

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, సెప్టెంబర్ 27 : జిల్లాలోని పర్యాటక ప్రదేశాలకు పూర్వ వైభవాన్ని తీసుకొస్తామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా పర్యాటకశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో అనేక దర్శనీయ స్థలాలు, పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని ముఖ్యంగా నల్లమల అటవీప్రాంతం, జూరాల ప్రాజెక్టు, పిల్లలమర్రి, సోమశిల, కోయిల్‌సాగర్, సరళాసాగర్, జోగులాంబ-శక్తి పీఠం, కురుమూర్తి, మన్యంకొండ వంటి అనేక ప్రసిద్ధ ఆలయాలు, పర్యాటక సందర్శన ప్రాంతాలు ఉన్నాయని, వాటన్నింటికీ పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు. మహబూబ్‌నగర్ పట్టణం చుట్టూ 20వేల ఎకరాలకు పైగా అటవీప్రాంతం ఉందన్నారు. జిల్లా పర్యాటకశాఖ ఇన్‌చార్జి అధికారి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ల శివేంద్రప్రతాప్, మోహన్‌రావు మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉపన్యాస, వ్యాసరచన, చిత్రలేఖన పోటీల్లో గెలుపొందిన వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. అలాగే కొండా లక్ష్మన్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే యెన్నం, అదనపు కలెక్టర్లు, అధికారులు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నివాళులర్పించారు.

ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్లు

జోనల్‌స్థాయి ఫుట్‌బాల్‌లో విద్యార్థుల ప్రతిభ

జోనల్‌స్థాయి పోటీల్లోగెలు పొందినకొ ండాపూర్ గురుకుల విద్యార్థులు

ధన్వాడ, సెప్టెంబర్ 27 : శుక్రవారం గద్వాల్ జిల్లా ఎస్ఆర్ విద్యానికేతన్ ఇంటర్నేషనల్ పాఠశాలలోగద్వాల్ జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య అధ్వర్యంలో 17ఏండ్ల లోపు జోగుళాంబ జోన్ బాలుర అంతర్ జిల్లా ఫుట్‌బాల్ పోటీల్లో నారాయణపేట జిల్లా జట్టుకు ఆడిన ధన్వాడ గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి రెండోస్థానంలో నిలిచినట్లు ఫిజికల్ డైరెక్టర్, కోచ్ రామ్మోహన్‌గౌడ్ తెలిపారు. విద్యార్థులు రెండో స్థానంలో నిలువడంతో ప్రిన్సిపల్ రాజారాం, పాఠశాల క్రీడాసమాఖ్య కార్యదర్శి నర్సిములు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ సాంబయ్యనాయక్, పీఈటీ సుగుణాకర్, ఉపాధ్యాయులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

హెచ్‌సీఏ టోర్నీలో సత్తా చాటాలి

ఉమ్మడి జిల్లా క్రికెట్ జట్టుతోఎం డీసీఏప్రతినిధులు

మహబూబ్‌నగర్ అర్బన్, సెప్టెంబర్ 27 : హెచ్‌సీఏ టోర్నీలో ఉమ్మడి జిల్లా జట్టు సత్తా చాటాలని ఎండీసీఏ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పిల్లమర్రి రోడ్డులో ఉన్న క్రికెట్ మైదానంలో బాలుర అం డర్-19 జట్టు ఎంపికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 28 నుంచి వచ్చె నెల 3వ తేదీ వరకు వరంగల్‌లో నిర్వహించే టోర్నీలు క్రీడాకారులు పాల్గొననున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి సు రేశ్, కోచ్‌లు గోపాల్‌కృష్ణ, అబ్దుల్లా పాల్గొన్నారు.

నైతిక విలువలతో పరిశోధనలు చేయాలి

మాట్లాడుతున్నఇ న్‌ఛార్జిరి జిస్ట్రార్ డా.మధుసూదన్‌రెడ్డి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, సెప్టెంబర్ 27 : నైతిక విలువలతో కూడిన పరిశోధనలే మానవాళ